జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శుక్రవారం 7-6-2024 పేజీలు : 4

**జగిత్యాల, జూన్ 6:** జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగుల బదిలీకి రంగం సిద్ధమవుతోంది. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలు పూర్తి కావడంతో ఎన్నికల కోడ్ ముగియగా రాష్ట్ర ప్రభుత్వం అధికారుల బదిలీలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశాలున్నాయి. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు ఈ నెల 4వ తేదీన వెలువడినప్పటికీ ఈ నెల 6వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉంది. ఆ తర్వాత ఒక్కో శాఖ పరిధిలో బదిలీల ప్రక్రియ మొదలు కానుంది. జిల్లాలో మూడు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న అధికారులకు స్థానచలనం కలగనున్నట్లు ఉద్యోగ వర్గాలు అంటున్నాయి. జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల్లో సుమారు 60 నుంచి 100 మంది వరకు బదిలీ చేసేందుకు రంగం సిద్ధమవుతోందని తెలుస్తోంది.



# ఇక బదిలీలు

ప్రభుత్వ శాఖల్లో సిద్ధమవుతున్న జాబితా




# గ్రూప్ - 1 ప్రిలిమ్స్ ప్రశాంతంగా నిర్వహించాలి

- పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి.. - చిన్న మిస్టేక్ జరగొద్దు..
- సరిపడా విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలి..
- రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలి..
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ శాంతి కుమారి

4 లో..

**జమ్మికుంట, జూన్6( ప్రజా జ్యోతి):** తెలంగాణ లో గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష ఏర్పాట్లు, విత్తనాలు ఎరువుల సరఫరా, మిషన్ భగీరథ పథకం అమలు, స్కూల్ యూనిఫామ్ తయారీపై సమీక్ష జిల్లా కలెక్టర్లు సీపీలు, ఎస్పీలకు కీలక ఆదేశాలను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ శాంతి కుమారి ఆదేశించారు..ఈ నెల 9న గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేలా అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ శాంతి కుమారి ఆదేశించారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తిస్థాయిలో చేపట్టాలని సూచించారు. గురువారం సాయంత్రం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి టీజీపీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి, డిజిపి రవి గుప్తా, అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సీపీలు, ఎస్పీలతో గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష ఏర్పాట్లు, విత్తనాలు ఎరువుల సరఫరా, మిషన్ భగీరథ పథకం అమలు, స్కూల్ యూనిఫామ్స్ తయారీపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా వారందరికీ కీలక ఆదేశాలు జారీ చేశారు. కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.అనంతరం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో జరగనున్న గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఆయా పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తిస్థాయిలో చేపట్టాలని పేర్కొన్నారు. ఓఎంఆర్ షీట్లు, ప్రశ్న పత్రాలు ఆయా జిల్లా కేంద్రాల్లో స్ట్రాంగ్ రూముల్లో తగిన భద్రత మధ్య భద్రపరచాలని ఆదేశించారు. ఈ నెల 9న ఉదయం ఐదు గంటలకల్లా ఆయా పరీక్ష కేంద్రాలకు ఓఎంఆర్ షీట్లు, ప్రశ్న పత్రాలు పోలీస్ ఎస్కార్ట్ మధ్య తరలించాలని పేర్కొన్నారు. ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు మూడోసారి పరీక్ష రాస్తున్నారని, ఎలాంటి చిన్న మిస్టేక్ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# నిరుపేద విద్యార్థికి అండగా యూప్ టివి అధినేత

**- డాక్టర్ చదువుకి ప్రతి ఏటా 25వేలు ప్రోత్సాహకం**

**- రైతు బంధు డబ్బులు పేద విద్యార్థులకు అందజేత - ప్రజా సేవలో పాడి ఉదయ్ నందన్ రెడ్డి**



**జమ్మికుంట, జూన్6( ప్రజా జ్యోతి):** నిరుపేద విద్యార్థుల చదివే లక్ష్యంగా తనకు వచ్చే రైతుబంధు డబ్బుల నుండి విద్యార్థుల చదువులకు ప్రోత్సాహాన్ని అందిస్తూ వీణవంక కు చెందిన యూప్ టివి అధినేత పాడి ఉదయ్ నందన్ రెడ్డి విద్యా కుసుమాలకు అండగా నిలుస్తున్నారు..గురువారం వీణవంక మండల కేంద్రంలోని తన నివాసంలో పెద్దపెల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం మీర్జంపేట గ్రామానికి చెందిన తడిగొప్పుల ఆశ్రిత కి తన అనుచరులతో 25వేల నగదు అందజేశారు.. ఈ సందర్భంగా ఎంబిబిఎస్ విద్యార్థిని తడిగొప్పుల ఆశ్రిత మాట్లాడుతూ చిన్నతనంలోనే నాన్న కి పోలియో వచ్చి ఎడమ చేయి పడిపోయిందని,తల్లి సుజాత రోజు వారి కూలీ చేస్తూ తన చెల్లి ఇందు తో పాటు తనను ప్రభుత్వ విద్యాలయాల్లోనే చదివించారని తెలిపింది..ఇంటర్మీడియట్ చదువుతున్న క్రమంలో కుటుంబ ఆర్థిక పరిస్థితులను చూసి ఎలాగైనా డాక్టర్ కావాలని కష్టపడి చదివి 2022వ సంవత్సరంలో నీట్ లో మంచి ర్యాంక్ సాధించి మంచిర్యాల ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు సాధించనని తెలిపింది.. తన డాక్టర్ చదువు ఎలాగైనా కొనసాగించాలనే ఉద్దేశంతో యూప్ టీవీ అధినేత పాడి ఉదయ్ నందన్ రెడ్డి ని తన బంధువుల ద్వారా కలిసి తన తండ్రి పరిస్థితిని, కుటుంబ నేపథ్యం వివరించిన వెంటనే పాడి ఉదయ్ నందన్ రెడ్డి వెంటనే స్పందించి డాక్టర్ చదువు పూర్తయ్యే వరకు 5 సంవత్సరాలు తనవంతు గా ప్రతి సంవత్సరం 25వేలు అందిస్తానని హామీ ఇచ్చారని, అందులో భాగంగా ఎంబిబిఎస్ రెండవ సంవత్సరానికి గాను గురువారం 25 వేల రూపాయల నగదు వారి అనుచరులు అందించారని వారికి రుణపడి ఉంటానని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. పాడి ఉదయ్ నందన్ రెడ్డిని స్ఫూర్తిగా తీసుకొని డాక్టర్ చదువు పూర్తయిన తర్వాత నిరుపేద విద్యార్థులకు తన వంతుగా సహాయం చేస్తూ నిరుపేద రోగులకు ఉచిత వైద్యం అందిస్తానని ఈ సందర్భంగా తెలిపారు... ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో పాటు పాడి ఉదయ్ నందన్ రెడ్డి అనుచరులు పాల్గొన్నారు.

# అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

**- 10 లక్షల రూపాయల సొత్తు రికవరీ - బంగారం బైకు నగదు స్వాధీనం**

**- వివరాలను వెల్లడించిన ఏసిపి గజ్జి కృష్ణ**



**సుల్తానాబాద్, జూన్ 6 (ప్రజా జ్యోతి):** దొంగ తనాలను వృత్తిగా ఎంచుకొని నిత్యం చోరీలకు పాల్పడుతూ జైలుకు వెళ్లి తిరిగి వచ్చి మళ్లీ దొంగ తనాలు చేస్తూ అడ్డంగా దొరికిపోయిన అంతర్రాష్ట్ర దొంగల ముఠా వివరాలను పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ వివరించారు. గురువారం సుల్తానాబాద్ సర్కిల్ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎసిపి మాట్లాడుతూ రాత్రి వేళల్లో తాళం వేసి ఉన్న ఇండ్లను గమనిస్తూ తాళాలు తలుపులు పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించి ఇంట్లో భద్రంగా దాచి ఉంచిన బంగారం నగదు ను దొంగ లిస్తూ జల్సాలకు అలవాటు పడిన దొంగలు గుర్రం కోటేశ్వరరావు (29 ) సంవత్సరాలు ఖమ్మం పోలీస్ కాలనీ రోటరీ నగర్ కు చెందిన వ్యక్తి కాగా మరొకరు షేక్ కాజా గరీబ్ (22 ) సంవత్సరాలు బాపట్ల జిల్లా కర్లపాలెం కు చెందిన వ్యక్తి మరో దొంగ సాకిని వాసు (33) సంవత్సరాలు ఆటో డ్రైవర్ అగ్రహారం ఖమ్మం జిల్లాకు చెందిన వ్యక్తి ముగ్గురు గ్యాంగ్ గా ఏర్పడి పోత్కపల్లి, సుల్తానాబాద్, జూలపల్లి, కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి, ఖమ్మం, లక్షట్ పెట్ ,ధర్మపురి, గంగాధర, ధర్మారం, గ్రామాలలో చోరీలకు పాల్పడ్డారని గతంలో కోటేశ్వరరావు పై ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదై జైలు శిక్ష సైతం అనుభవించి వచ్చాడని వివరించారు అలాగే షేక్ కాజా గతంలో గంజాయి కేసులో జైలుకు వెళ్లి శిక్ష అనుభవించారని షాకిని వాసు సైతం గతంలో దొంగతనాలకు పాల్పడి జైలు శిక్ష అనుభ వించారని ముగ్గురు కాల్వ శ్రీరాంపూర్, పొత్కపల్లి, లలో దొంగతనాలకు పాల్పడడంతో సీసీ ఫుటేజీల ఆధారంగా రామగుండం సిపి శ్రీనివాసులు ఆదేశాల మేరకు పోలీసు లు బృందాలుగా ఏర్పడి నిందితుల కోసం గాలింపు ముమ్మరంగా చేపట్టామని నిందితులను ముగ్గురిని అదుపులోకి తీసుకొని 10 లక్షల రూపాయల బంగారం నగదు పల్సర్ ద్విచక్ర వాహనాన్ని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. ఇవే కాకుండా నిందితులు తెలంగాణ తోపాటు ఆంధ్రాలో రకరకాల ల జిల్లాలలో దొంగతనాలకు పాల్పడ్డారని పేర్కొన్నారు. నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు ఏసిపి పేర్కొన్నారు నిందితులను పట్టుకునేందుకు కృషి చేసిన సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి పెద్దపల్లి సిఐ కృష్ణ సర్కిల్ పరిధిలోని ఎస్సైలు శ్రీధర్ ఓంకార్ యాదవ్ అశోక్ రెడ్డి లక్ష్మణ్ రావు సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్ కుమార్ లను అభినందించారు. అనంతరం ఏఎస్ఐ తిరుపతి రత్నాకర్ హెడ్ కానిస్టేబుల్ సుధాకర్ లఘు రివార్డు లను అందించి అభినందించారు ఈ కార్యక్రమంలో వివిధ పోలీస్ స్టేషన్ ల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చురుకుగా రుతుపవనాల కదలిక

**పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ**

**హైదరాబాద్,జూన్6:** నైరుతి రుతుపవనాలు చురుకుగా కదులుతున్నాయి. ఈనెల 3న రాష్ట్రంలోని ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు..ప్రస్తుతం తెలంగాణ లోని నారాయణపేట, ఆంధ్రప్రదేశ్‌లోని నర్సాపూర్ గుండా రుతుపవనాలు కదులుతున్నట్లు చెప్పింది. 3 రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు రుతుపవనాలు విస్తరిస్తాయని, కదలికలు ఇదే తరహాలో ఉంటే వారం రోజుల్లో రాష్ట్రంలోని దాదాపు అన్ని ప్రాంతాలకు వ్యాపిస్తాయని అంచనా వేస్తోంది. దీని కారణంగా పలుజిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. మెదక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల మీదుగా రుతుపవనాలు వ్యాపిస్తున్నాయి. కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, వికారాబాద్ జిల్లాలకు వాతావరణ శాఖ అలర్ట్? జారీ చేసింది, తెలంగాణలో మరో నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. దక్షిణ తెలంగాణాలో అత్యధికంగా వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణశాఖ ప్రకటించింది. హైదరాబాద్‌లో భారీ వర్షాలు పడతాయని ఐఎండీ తెలిపింది. రుతుపవనాల రాకతో రాష్ట్రంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. పగటి పూట కొంతసేపు గరిష్ట ఉష్ణోగ్రతలు భారీగా నమోదవుతున్నప్ప టికీ.. ఆశాశం మేఘావృతం కావడంతో క్రమంగా ఉష్ణోగ్రతల తీవ్రత తగ్గుతూ వస్తోంది. సాయంత్రానికి పూర్తిగా చల్లని వాతావరణం ఏర్పడుతోంది.

# ధర్మ సమాజ్ పార్టీకి ఓట్లు వేసిన ప్రజలందరికీ కృతజ్ఞతలు

**ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు ఆవునూరి సతీష్**




**సుల్తానాబాద్, 06( ప్రజా జ్యోతి):** ఈ పార్లమెంటు ఎన్నికల్లో పెద్దపల్లి ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థి మంద రమేష్ కు ఓట్లు వేసిన పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలుపుతు న్నట్లు జిల్లా ధర్మ సమాజ పార్టీ నాయకులు ఆవునూరి సతీష్ పేర్కొన్నారు. గురువారం ఆవు నూరి సతీష్ మాట్లాడుతూ రానున్న రోజులలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ల అందరి మద్దతుతో తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ తోపాటు పార్లమెంటును కైవసం చేసుకునేందుకు ఇప్పటినుండే పార్టీ ప్రణాళికలను ధర్మసమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు విశారదన్ మహారాజ్ సిద్ధం చేస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బహుజన రాజ్యం అధికారంలో ఉంటే తప్ప అట్టడుగు వర్గాలకు న్యాయం జరగదని సూచించారు. అగ్రవర్ణాల పార్టీలు అట్టడుగు వర్గాలను కేవలం ఎన్నికల వరకే ఓట్ల రూపంలో వాడుకొని ధనార్జనే ద్యేయంగా తమ ఆస్తులను పెంచుకుంటున్నారని ఆవునూరు సతీష్ ఆరోపించారు. ప్రజల డబ్బులతో జీతాలు తీసుకుంటూ అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజా సమస్యలపై పరిష్కార మార్గాలు చూపడం లేదని స్వార్ధ రాజకీయాలను అడ్డం పెట్టుకొని ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ కార్యకర్తలు నాయకులకే అభివృద్ధి ఫలాలు అందజేస్తూ, అట్టడుగు వర్గాల ప్రజల ను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవునూరు సతీష్ విమర్శించారు. రానున్న ఐదు సంవత్సరాల కాలంలో అట్టడుగు వర్గాలైన బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలు ఏకమై అగ్రవర్ణ పార్టీలకు బుద్ధి చెబుతారని, ఇప్పుడిప్పుడే తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరూ చైతన్యవంతం అవుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రజలు వివిధ పార్టీల పనితీరును గమనిస్తున్నారని, ధర్మ సమాజ్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు.

## పిఠాపురం ఎమ్మెల్యే తాలూకా..

**మనల్ని ఎవడ్రా ఆపేది అంటూ..**

**జమ్మికుంట లో వెలిసిన జనసేన ఫ్లెక్సీలు**

**జమ్మికుంట, జూన్6(ప్రజాజ్యోతి):** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో పిఠాపురం నియోజకవర్గం నుండి 70 వేల పైచిలుకు ఓట్లతో సినీ హీరో జనసేన పార్టీ వ్యవస్థాపకులు పవన్ కళ్యాణ్ భారీ మెజార్టీతో గెలిపొందడంతో జమ్మికుంట పట్టణంలో పిఠాపురం ఎమ్మెల్యే తాలూకా అంటూ ఫ్లెక్సీలు వెలిశాయి...పిఠాపురం నుంచి మొదలైన ఎమ్మెల్యే తాలూకా ట్రెండ్ ఇప్పుడు జమ్మికుంట కు వ్యాపించింది. ఆంద్రప్రదేశ్ లో 21 స్థానాల్లో జనసేన పార్టీ తరుపున పోటీ చేసిన అభ్యర్థులు పనవ్ కళ్యాణ్ చారిష్మా తో 21స్థానాలు గెలిచి దేశ ప్రజల చూపు పవన్ వైపు మల్లెల భారీ మెజార్టీతో ఎమ్మెల్యేలు గెలిచారు... దీంతో పవన్ కళ్యాణ్ అభిమానులు పిఠాపురం ఎమ్మెల్యే తాలూకా అంటూ బైకులపై స్టిక్కర్స్ తో హల్ చల్ చేస్తుంటే అదే ట్రెండ్ హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట పట్టణంలో ముఖ్యమైన సెంటర్స్ లో ఫ్లెక్సీలు కట్టి తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు.....ఇదే స్థాయిలో ఇక్కడ గెలిచిన ఎమ్మెల్యే లకు,ఎంపీలకు ఈ అభిమానాన్ని వ్యక్త పరుచకపోవడం గమనార్హం..



# విద్యుత్ ఘాతానికి గురై మరణించిన కనకయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే విజయ రమణారావు



సుల్తానాబాద్ జూన్ 6 (ప్రజాజ్యోతి)
సుల్తానాబాద్ మండలం, కనుకుల గ్రామంలోని మారుతీనగర్ కి చెందిన ఆవుల కాపరి నూనె కనుకయ్య బుధవారం రోజున ఈదురు గాలులతో కరెంట్ వైర్లు తెగిపోవడంతో కనకయ్య ప్రమాదవశాత్తు ఆ వైర్లను తాకడంతో కనుకయ్య తో పాటు తన నాలుగు గేదెలు మరణించడంతో గురువారం సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పోస్టు మార్టం పనులు తొందరగా చేయాలని ఆదేశించి అనంతరం వారి కుటుంబ సభ్యులను పరమర్శించి బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఈ కార్యక్రమంలో మీనుపాల ప్రకాష్ రావు, చిలుక సతీష్, మిన సత్యనారాయణ, అంజయ్య, శ్రీనివాస్, రాంరెడ్డి,కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కనుకుల గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# హోటల్స్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లను తనిఖీ చేసిన మున్సిపల్ సిబ్బంది





సుల్తానాబాద్ జూన్ 6 (ప్రజాజ్యోతి)
పెద్దపల్లి జిల్లా కలెక్టర్,మున్సిపల్ కమీషనర్ ఆదేశాల మేరకు సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పలు హోటల్లు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు రెస్టారెంట్లను మున్సిపల్ మేనేజర్ అలీముద్దీన్ తో కలిసి సిబ్బంది తనిఖీ నిర్వహించారు. గురువారం మున్సిపల్ పరిధిలో నిర్వహిస్తున్న హోటలలో తనకి నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ రానున్న వర్షకాలం దృష్ట్యా ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు హోటళ్లు టిఫిన్ సెంటర్లు రెస్టారెంట్లు పరిశుభ్రంగా ఉంచుకోవాలని దోమలు ఈగలు, కుళ్ళిన పదార్థాలు నిలువ ఉంచకూడదని అలాగే వ్యర్థ పదార్థాలను నిల్వ ఉంచవద్దని స్వచ్ఛమైన మంచినీరును ప్రజలకు అందించాలని ఎప్పటికప్పుడు చెత్త చెదారని తొలగించాలని మున్సిపల్ వాహనానికి అందించి సహకరించాలని వర్షాకాలంలో రుగ్మతలు ఏర్పడే అవకాశాలు ఉన్నాయి కాబట్టి ప్రతి ఒక్క హోటల్ యజమానులు పరిశుభ్రత పాటించాలని ముందు జాగ్రత్తగా తనిఖీలు నిర్వహించి హెచ్చరిస్తున్నామని హెచ్చరికలను పెడచెవిన పెడితే జరిమానాలతో పాటు హోటలను సీట్ చేస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు రాజకుమార్ మున్సిపల్ సిబ్బందితోపాటు పలువురు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరంకు విశేష స్పందన




సుల్తానాబాద్, జూన్ 6 (ప్రజా జ్యోతి):
మండల కేంద్రంలో పెద్దపల్లి జిల్లా పద్మశాలి సేవ సంఘం అడాక్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. గురువారం స్థానిక శ్రీవాణి జూనియర్ పీజీ కళాశాలలో కరీంనగర్ మేడి కవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మండలంలోని వివిధ గ్రామాల నుండి దాదాపు 150 మందికి డాక్టర్ల బృందం , ఎం డి ఎమర్జెన్సీ ఫిజీషియన్ వేముల సత్యనారాయణ, గైనకాలజిస్ట్ డాక్టర్ ప్రతిష్ఠారావు చికిత్సలు నిర్వహించారు రక్త మూత్ర పరీక్షలతో పాటు ఈసీజీ టు డికో పరీక్షలు చేపట్టారు.

ఈ సందర్భంగా సుల్తానాబాద్ మాజీ జెడ్పిటిసి ఐల రమేష్ జిల్లా హడాక్ కమిటీ చైర్మన్ వల్సా నీలయ్య ఆధ్వర్యంలో సంయుక్తంగా ఏర్పాటుచేసిన క్యాంపులో మాట్లాడుతూ పద్మశాలి జిల్లా అడాక్ కమిటీ ఆధ్వర్యంలో నిరుపేదలకు మధ్యతరగతి ప్రజలకు మహిళలకు వైద్య సేవ అందించాలనే సంకల్పంతో క్యాంపు నిర్వహిస్తున్నామని కార్పొరేట్ స్థాయిలో అందించే వైద్యాన్ని గ్రామస్థాయికి తీసుకు వచ్చి అన్ని వర్గాల ప్రజలకు అందించాలనే సంకల్పంతోనే క్యాంపును ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు ఆడెపు సుధాకర్, బత్తుల రమేష్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బూర్ల లక్ష్మీనారాయణ, అడాప్ కమిటీ జిల్లా సభ్యులు పెగడ చందు, డి వి ఎస్ మూర్తి, పద్మశాలి సంఘం సభ్యులు కొండ సత్యనారాయణ, ఆడెపు అంబదాస్, పెగడ పరుశరాములు, దేవసాని లక్ష్మీపతి, గాదాసు రవీందర్, సామల రాజేంద్ర ప్రసాద్, ఎల్లె రాజు, సుంక మహేష్, సుంక శ్రీధర్, లతోపాటు వైద్య సిబ్బంది ప్రజలు పలువురు పాల్గొన్నారు.

# సర్పంచ్ స్థాయిలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రవర్తన

- ఎమోషనల్ బ్లాక్మెయిల్ తో ఎమ్మెల్యే గా గెలుపు - రాముని పేరు తో బిజెపి రాజకీయం
- బాధితుల సంఘం ఉన్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి - బాధితులు లేని నిక్కసైన నియోజకవర్గ ఇంచార్జ్ ప్రణవ్
- కేసీఆర్,కేటీఆర్, పుణ్యాన ఆ మాత్రం ఓట్లు - టిపిసిసి మెంబర్ పత్తి కృష్ణారెడ్డి




జమ్మికుంట,జూన్6(ప్రజాజ్యోతి):
హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సర్పంచ్ వలె వ్యవహరిస్తున్నాడని టిపీసీసీ మెంబర్ పత్తి కృష్ణారెడ్డి అన్నారు. గురువారం హుజరాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్వగ్రామం వీణవంకలో బిఆర్ఎస్ ఎక్కువ ఓట్లు వచ్చాయని, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ కి తన స్వగ్రామం అయిన సింగపూర్ లో బీజేపీ కి ఎక్కువ ఓట్లు వచ్చి కాంగ్రెస్ కి తక్కువ ఓట్లు వచ్చాయని సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులు సిగ్గుచేటు అన్నారు. హుజురాబాద్ ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు వచ్చిన ఓట్లు పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి రాకపోవడం చూస్తేనే హుజురాబాద్ ఎమ్మెల్యే మీద ప్రజలకు నమ్మకం, విశ్వాసం పోయిన విషయం అందరికీ అర్థమవు తుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో తన కుటుంబ సభ్యులతో కలిసి ఎమోషనల్ బ్లాక్ మెయిల్ చేసి ఓటర్లని తప్పుదోవ పట్టించి గెలిచారే తప్ప వేరేది కాదన్నారు. దేశంలో నరేంద్ర మోడీ కూడా రాముని పేరును అడ్డం పెట్టుకొని ఓట్లు రాబట్టుకునే ప్రయత్నం చేశారని అన్నారు. రాముడు గుడి కట్టిన రాష్ట్రంలోనే బిజెపికి ప్రజలు సరైన గుణపాఠం చెప్పారన్నారు. 400కు పైగా సీట్లు వస్తాయని చెప్పుకున్న బిజెపి పార్టీ అధికారం కోసం ప్రస్తుతం ప్రాంతీయ పార్టీల సహకారం కోరుతుందన్నారు. రాహుల్ గాంధీ పాదయాత్రతో దేశవ్యాప్తంగా ప్రజల్లో చైతన్యం వచ్చిందని, గతంతో పోలిస్తే కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయిలో బలపడిందన్నారు. కరీంనగర్ పార్లమెంటులో కూడా బండి సంజయ్ ని చూసి ఎవరు ఓటు వేయలేదని నరేంద్ర మోడీ రాజకీయంతోనే సంజయ్ గెలిచారన్నారు. హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ప్రజల కోసం పనిచేసే వ్యక్తి అని అన్నారు. ప్రణవ్ ఎంత సౌమ్యుడు అనే విషయం హుజురాబాద్ ప్రజలందరికీ తెలుసు అన్నారు.హుజురాబాద్ నియోజకవర్గంలో కౌశిక్ రెడ్డి ద్వారా మోసపోయిన బాధితులున్నారని, తప్ప ప్రణవ్ బాధితులు ఎవరూ లేరన్నారు. హుజురాబాద్ లో బిజెపి, బీఆర్ఎస్ కంటే కాంగ్రెస్ పార్టీ ఇక్కడ ఎక్కువ పట్టు ఉందని, కాంగ్రెస్ పార్టీ తర్వాతే ఈ రెండు పార్టీలు ఉంటాయన్నారు..హుజురాబాద్ నియోజకవర్గ లో మొత్తం బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు ఎక్కువగా ఉన్నప్పటికీ 47 వేల ఓట్లు సాధించడం గొప్పేమి కాదన్నారు. వీణవంకలో 500 ఓట్లు వచ్చింది కూడా కౌశిక్ రెడ్డి ని చూసి కాదని మాజీ సీఎం కేసీఆర్ ,కేటీఆర్, వీణవంకలో బస చేసి మీటింగ్ పెట్టడం వల్లే సాధ్యమైంది అన్నారు...ఇప్పటికైనా చిల్లర పనులు మానుకొని ఓటమికి గల కారణాలను వెతుక్కుంటే మంచిదని హితవు పలికారు.ఈ సమావేశం లో కాంగ్రెస్ నాయకులు సొల్లు బాబు ,కొల్లూరి కిరణ్ కుమార్,వేముల పుష్పలత, సుశీల, ఎర్ర రమేష్,మహేశ్వరి,అప్సర్ రామరావు, సుంకరి రమేష్,కుర్ర శ్రీనివాస్,వినోద్,నరసింగం,సూర్య, అనిల్, దీక్షిత్,సతీష్ రెడ్డి, లింగారావు,సదానందం,తో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సొంత పార్టీ నేత పై మండి పడ్డ మాజీ మార్కెట్ చైర్మన్

- ఎమ్మెల్యే పిఏ స్వయంగా వైరల్ చేసిన వార్త - నా పేరుతో వచ్చిన వార్త కి నాకు సంబంధం లేదు - చిల్లర రాజకీయాలు చేస్తే సహించేది లేదు
- ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ముఖ్య అనుచరుడే ఫైర్ - నమ్మినబంటే వార్త వ్యతిరేకించడం పై జోరుగా చర్చ
- మీడియా సమావేశంలో పద్దతిగా విమర్శిస్తా - మాజీ మార్కెట్ చైర్మన్ పోల్నేని సత్యనారాయణ రావు



**జమ్మికుంట, జూన్6( ప్రజా జ్యోతి):** సొంత పార్టీ నేతలపై పైనే మండిపడుతూ నా పేరుతో వచ్చిన వార్తకి నాకు ఎలాంటి సంబంధం లేదని అలాంటి చిల్లర రాజకీయాలు చేసే అలవాటు తనకు లేదని జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్మన్ పోల్నేని సత్యనారాయణరావు మండిపడ్డారు.. గురువారం సాయంత్రం పోల్నేని సత్యనారాయణ రావు విడుదల చేసిన ఒక సెల్ఫీ వీడియోలో మాట్లాడుతూ కొంత మందిని విమర్శించినట్టు తన ఫోటోని వాడుకొని వార్తను విలేకరులకు స్ప్రెడ్ చేశారని హుజురాబాద్ నియోజకవర్గం లోని వివిధ సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేశారని ఎవరినైనా విమర్శించాలనుకుంటే వార్త పెట్టి ఫోటో తో విమర్శించే చిల్లరగాన్ని కాదని విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి పద్ధతిగా విమర్శిస్తానని, ఎవరెవరు చిల్లర రాజకీయాలు చేస్తున్నారు వారిని వదిలిపెట్టే లేదని తన రాజకీయ జీవితంలో ఎప్పుడూ చిల్లర రాజకీయాలు చేయలేదని అన్నారు.. పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు విడుదలైన మరసటి రోజు నుండి హుజురాబాద్ నియోజకవర్గం లో వివిధ ప్రధాన పార్టీలకు వచ్చిన ఓట్ల మెజారిటీపై రగడ మొదలైన విషయం విదితమే. సోషల్ మీడియాలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ స్వగ్రామం లో కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ ఓట్లు రాలేదని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సోషల్ మీడియాలో వైరల్ చేయగా, మండిపడ్డా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సోషల్ మీడియా వేదికగా నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కి అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన ఓట్ల మెజార్టీ కి పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చిన ఓట్ల మెజార్టీ తగ్గిందని, నియోజకవర్గ ప్రజల్లో ఎమ్మెల్యే పై నమ్మకం విశ్వాసం తగ్గిందని సోషల్ మీడియాలో వైరల్ చేశారు..కాగా గురువారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీపీసీసీ మెంబర్ పత్తి కృష్ణారెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేయగా, కొన్ని గంటలు గడిచాక దానికి కౌంటర్ విమర్శ గా హుజురాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వ్యక్తిగత సహాయకులు ఒక వార్తని పోల్నేని సత్యనారాయణ రావు ప్రెస్ మీట్ పెట్టి పిసిసి మెంబెర్ పత్తి కృష్ణారెడ్డిని విమర్శించినట్టుగా వార్తను విలేకరులకు స్ప్రెడ్ చేయగా అట్టి వార్తకు తనకు సంబంధం లేదని, గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వెంట ఉంటూ నియోజకవర్గం లో కార్యకర్తలను సమన్వయ పరచడంలోను, ఓట్లను ఆకర్షించడంలో తన వంతు పాత్రను పోషించి కౌశిక్ రెడ్డికి అత్యంత సన్నిహితుడుగా అనుచరుడు నమ్మిన బంటుగా పేరు తెచ్చుకున్న పోల్నేని సత్యనారాయణ రావు నేడు చిల్లర రాజకీయాలు చేస్తే సహించేది లేదని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి వ్యతిరేకంగా,ఇతర పార్టీ నాయకులకు కూడా వార్నింగ్ ఇస్తూ సెల్ఫీ వీడియో విడుదల చేయడంపై హుజురాబాద్ నియోజకవర్గంలో జోరుగా చర్చ మొదలైంది... అసలు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి పోల్నేని సత్యనారాయణ రావు ఎక్కడ గ్యాప్ వచ్చిందని సొంత పార్టీ ఎమ్మెల్యే వ్యక్తి గత సహాయకుని పై మండిపడడం వెనుక ఆంతర్యం ఏంటని గుసగుసలు నియోజకవర్గంలో నడుస్తున్నాయి.. కాగా పోల్నేని సత్యనారాయణ రావు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తానే పద్ధతిగా అన్ని విషయాలు వివరిస్తానని సెల్ఫీ వీడియోలో తెలిపారు.

## గ్రూప్ - 1 ప్రిలిమ్స్ ...

(మొదటిపేజీ తరువాయి)

ఉదయం 9 గంటల నుంచి అభ్యర్థులను పరీక్ష కేంద్రాల్లో అనుమతించాలని చెప్పారు. సెల్ ఫోన్లతో పాటు ఎలక్ట్రానిక్ వస్తువు లను కేంద్రాల్లోకి అనుమతించవద్దని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల రీజినల్ కోఆర్డినేటర్లు ఎక్కడ ఎలాంటి సమస్య రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. చీఫ్ సూపరింటెండెంట్లు, అబ్జర్వర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్స్, ఇన్విజిలేటర్లు అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల్లో ఒకరోజు ముందే పూర్తిస్థాయిలో అన్ని వసతులు కల్పించాలని సూచించారు. జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పోలీస్ అధికారులు పరీక్ష జరిగే రోజు అంతకు ముందు రోజు పరీక్ష కేంద్రాలను పర్యవేక్షించాలని ఆదేశించారు. పరీక్ష నిర్వహణ తీరును ఎప్పటికప్పుడు పరిశీలించాలని పేర్కొన్నారు. ప్రతి పరీక్ష కేంద్రాల్లో సీసీ టీవీ నిఘా మధ్య ప్రశాంతంగా పరీక్ష నిర్వహించాలని సూచిం చారు.

**విత్తనాలు ఎరువుల కొరత రావద్దు**

ఈ సీజన్లో రైతులకు సరిపడా విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని అధికారులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఈ శాంతి కుమారి ఆదేశించారు. కృత్రిమ కొరత సృష్టించే వ్యాపారులపై ఉక్కుపాదం మోపాలని పేర్కొన్నారు. అదేవిధంగా నకిలీ విత్తనాలు మార్కెట్లోకి రాకుండా టాస్క్ ఫోర్స్ బృందాలతో ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా పత్తి విత్తనాలు అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. ఒకే రకం పత్తి విత్తనం వాడకుండా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వం అనుమతి ఉన్న అన్ని కంపెనీల పత్తి విత్తనాలు వాడేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఎప్పటికప్పుడు విత్తనాలు ఎరువులు నిల్వలపై దృష్టి పెట్టాలని చెప్పారు. ముందు జాగ్రత్తగా ఇబ్బందులు రాకుండా రైతులకు అండగా ఉండాలని ఆదేశించారు. నెలరోజులపాటు విత్తనాలు, ఎరువులు కొరత రాకుండా చూడాలని పేర్కొన్నారు. రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. పంటల సాగులో రైతులకు ఎప్పటికప్పుడు సూచనలు, సలహాలు అందిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు.

**మిషన్ భగీరథ అమలుపై ఇంటింటా సర్వే చేపట్టండి:**

గ్రామీణ ప్రాంతాల్లో మిషన్ భగీరథ పథకం అమలు తీరు తెన్నులపై ఇంటింటా సర్వే చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సూచించారు. ప్రతి ఇంట మిషన్ భగీరథ నల్ల నీరు వస్తుందా లేదా అనే అంశంపై పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ సిబ్బంది, స్వశక్తి మహిళలతో కలిసి సర్వే చేయించాలని ఆదేశించారు. ఈ సర్వే పకడ్బందీగా పారదర్శకంగా నిర్వహించేలా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. ఈ అంశంలో జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు ప్రత్యేక చొరవ తీసుకోవా లని తెలిపారు.

**సత్వరమే స్కూల్ యూనిఫామ్స్ రెడీ చేయాలి:**

నాలుగైదు రోజుల్లోగా స్కూల్ యూనిఫామ్స్ రెడీ చేసి పంపిణీకి సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి పేర్కొన్నారు. ఈ నెల 12వ తేదీ నుంచి ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభం కానున్న నేపథ్యంలో అంతకుముందే స్కూల్ యూనిఫామ్స్ పూర్తిస్థాయిలో తయారు చేసి సిద్ధంగా ఉంచాలని సూచించారు. విద్యార్థులకు యూనిఫామ్స్ తో పాటు పాఠ్యపుస్తకాలు అందించే ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. యూనిఫామ్స్ పూర్తికానిచోట వేగవంతంగా తయారు చేయాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని పేర్కొన్నారు. స్వశక్తి మహిళల ఆర్థిక అభ్యున్నతి కోసమే స్కూల్ యూనిఫామ్స్ తయారీ బాధ్యతను వారికి ప్రభుత్వం అప్పగించిందని వివరించారు. అధికారులు ప్రథమ అంశంగా తీసుకొని స్కూల్ యూనిఫామ్స్ రెడీ చేసేలా పర్యవేక్షణ జరపాలని పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినందున ఆయా జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పోలీస్ అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. గురువారం సాయంత్రమే ఎన్నికల కోడ్ ముగిసినందున సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి పనులను శుక్రవారం నుంచి వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డీఆర్ఓ పవన్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి బత్తిని శ్రీనివాస్,డీఈవో జనార్దన్ రావు, పాల్గొన్నారు.

## ఇక బదిలీలు

(మొదటిపేజీ తరువాయి)



పూర్తి స్థాయిలో బదిలీలు లేక యేళ్లుగా ఒకే చోట ఉద్యోగాలు చేస్తున్నవారు ఎంతో మంది ఉన్నారు. సొంత జిల్లాలు, కుటుంబాలకు దూరంగా ఉంటూ జగిత్యాల జిల్లాలో విధులు నిర్వహిస్తున్న అధికారులంతా బదిలీల కొరకు ఎదురుచూస్తు న్నారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా సొంత జిల్లా నుంచి ఇతర జిల్లాలకు వెళ్లిన వారంతా తిరిగి జగిత్యాల జిల్లాకు వచ్చేందుకు అవకాశాలు వెతుక్కుంటున్నారు. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల విధుల్లో పాల్గొన్న వారంతా దాదాపు బదిలీలపై వచ్చిన వారే. ఈ క్రమంలో పాలన సజావుగా సాగాలంటే దూర ప్రాంతాల వారిని తిరిగి కోరుకున్న చోటుకు పంపేందుకు అవకాశం ఇవ్వాలని ఉద్యోగ సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయి.

**రెవెన్యూ ఉద్యోగుల్లో టెన్షన్**

ఎన్నికల కీలకంగా వ్యవహరించిన రెవెన్యూ శాఖలో పూర్తిగా బదిలీలు సాగే అవకాశం ఉంది. రెవెన్యూ శాఖకు చెందిన పలువురు అధికారులు రిటర్నింగ్ అధికారులుగా, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులుగా ఉన్నారు. డిప్యూటీ తహసీల్దార్, తహసీల్దార్, ఆర్డీఓ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆపై ఆఫీసర్లకు బదిలీ జరిగే అవకాశం ఉంది. దీంతో జగిత్యాల జిల్లా నుంచి కరీంనగర్, సిరిసిల్ల, పెద్దపల్లి, నిర్మల్, నిజామాబాద్, అదిలాబాద్, కామారెడ్డి, మంచిర్యాల తదితర జిల్లాలకు బదిలీపై వెళ్లిన రెవెన్యూ అధికారులు తిరిగి తమ స్థానాల కొరకు ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఇక పైరవీల ప్రభావంతో ఎవరికి ఎక్కడ పోస్టింగ్ దక్కుతుందోనని కొందరు టెన్షన్ పడుతున్నారు. మారుమూల మండలాలతో పాటు ఇతర జిల్లాలకు కలెక్టరేట్‌లో ఆయా సెక్షన్ల ఇన్‌చార్జీలుగా, ఆర్డీఓ, ఇతర రెవెన్యూ కార్యాలయాల్లో సూపరెండెంట్లు పోస్టులకు బదిలీ చేస్తారనే గుబులుతో ఉన్నారు. కొందరు జగిత్యాల కలక్టరేట్‌తో పాటు ఇతర కార్యాలయాల్లో కీలక శాఖల్లోనూ ఏళ్లుగా తిష్టవేసి పనిచేస్తు న్నారన్న ఆరోపణలున్నాయి. పలు ఆరోపణలు, ఫిర్యాదులు వచ్చినప్పటికీ సీట్లు వదలడం లేదు. ఇక కొందరు ఉన్నతాధి కారులను మచ్చిక చేసుకొని కోరుకున్న చోట కొనసాగుతున్నారు. ఈ క్రమంలో ఇలాంటి అధికారులకు బదిలీలు ఉండాలని సహచర ఉద్యోగులే కోరుతున్నారు.

**ఇతర శాఖల్లోనూ...**

రెవెన్యూతో పాటు సాధారణ పరిపాలన, విద్య, వైద్యం, మున్సిపల్, గ్రామ పంచాయతీ, గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్, సాగునీటి, వ్యవసాయ, ట్రెజరీ, సహకార, పశు సంవర్ధక, పౌరసరఫరాల, సంక్షేమ శాఖలతో పాటు ఇతర అన్ని విభాగాల్లో పనిచేస్తున్న అధికారులకు బదిలీలు ఉండనున్నాయి. దీంతో జిల్లా పరిధితో పాటు జోన్, మల్టీ జోన్ పరిధిలో పనిచేస్తున్న అధికారులు అనుకూలమైన చోట పోస్టింగ్ కొరకు పోటీ పడుతున్నారు. మరోవైపు కొందరు అనారోగ్యం, ప్రత్యేక పరిస్థితుల్లోనూ బదిలీల్లో తమకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో ఎవరికి ఎక్కడ పోస్టింగ్ వస్తుందోనని అధికార వర్గాల్లో చర్చ సాగుతోంది.

**పోస్టింగ్ కొరకు పైరవీలు**

పలు ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు పోస్టింగ్ కొరకు ప్రజాప్రతినిధులు, ఉన్నతా ధికారుల వద్ద పైరవీలు చేస్తున్నారు. పోలీసు శాఖలో పనిచేస్తున్న ఎస్ఐ, సీఐ, డీఎస్పీ వరకు ఎన్నికల సమయం లో చాలా మంది బదిలీపై వచ్చారు. అదే సమయంలో జిల్లాలో పనిచేస్తున్న పోలీసు అధికారులు ఇతర జిల్లాలకు వెళ్లారు. కొందరు పోలీసు అధికారులు జిల్లాలోనే ఇతర మండలాలకు బదిలీ అయ్యారు. వారంతా మళ్లీ తమ పోస్టుల్లోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు.